పార్కుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

పార్కు అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

- రూ. 10 లక్షల వ్యయంతో ఆధునీకరణ పనులు ప్రారంభం
- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

కవాడిగూడ, మార్చి 14: పార్కుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. గురువారం కవాడిగూడ డివిజన్‌లోని ఎస్‌బీఐ కాలనీలో రూ. 10 లక్షల వ్యయంతో పార్కు ఆధునీకణ పనులను ఆయన జీహెచ్ఎంసీ డీఈ సన్ని, ఏఈ సుభాష్, బీఆర్ఎస్ నాయకుడు ముఠా జైసింహ, బస్తీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతాప్రమాణాలను పాటించి త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారును కోరారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేశ్, కవాడిగూడ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు వల్లాల శ్యామ్ యాదవ్, ఎన్‌డీ సాయికృష్ణ, బస్తీవాసులు జితేందర్, సంఘమేశ్వర్‌రావు, కృష్ణంరాజు, రమేశ్, వర్మ, అతుల్, బీఆర్ఎస్ నాయకులు గొల్లగడ్డ రాజశేఖర్ గౌడ్, శ్రీహరి, వాసు, వల్లాల రవి, ప్రవీణ్ గౌడ్, మంజుల, రూప పాల్గొన్నారు.

డా.శాంతికృష్ణకు సత్కారం

డా.శాంతికృష్ణను అవార్డుతో సత్కరిస్తున్న మంత్రి సీతక్క

రవీంద్రభారతి, మార్చి14: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బతుకమ్మ తల్లి మహాబృంద నృత్యం ద్వారా గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌ను సాధించిన డాక్టర్ శాంతి కృష్ణను గురువారం రవీంద్రభారతిలో స్త్రీ శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖల మంత్రి సీతక్క అవార్డుతో సత్కరించారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మృతి

కాచిగూడ,మార్చి 14: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని వృద్ధుడు మృతి చెందాడు. కాచిగూడ రైల్వే హెడ్‌కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపిన ప్రకారం.. గుర్తు తెలియని వృద్ధుడు(65)గురువారం విద్యానగర్– జామైఉస్మానియా రైల్వేస్టేషన్‌ల మధ్య పట్టాలు దాటుతుండగా అదే సమయంలో వచ్చిన రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. వివరాలకు 99486 95948లో సంప్రదించాలి.

కాచిగూడ రైల్వేస్టేషన్‌లో..

అనారోగ్యంతో వ్యక్తి మృతి చెందాడు. హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య కథనం ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి(55)కాచిగూడ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం–3లో అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెంది ఉన్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుని ఒంటిపై నషం రంగు చొక్క, నలుపు రంగు ప్యాంట్ ధరించి, ఎత్తు 5.4 ఉన్నట్లు తెలిపారు. కేసును రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మహిళా దినోత్సవం..

కార్యక్రమంలో అభివాదం చేస్తున్న చైర్మన్ సూర్యకళ

చిక్కడపల్లి, మార్చి14 :తెలంగాణ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ మహిళా కమిటీ ఆధ్వర్యంలో గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ సూర్యకళ, కో–చైర్మన్ ఝాన్సీరాణి మాట్లాడుతూ.. భాగ్యనగర్ టీఎన్జీఓఎస్ గచ్చిబౌలి మ్యాక్ హౌసింగ్ సొసైటీకి చెందిన 189,11 ఎకరాల స్థలాన్ని గత ప్రభుత్వం తీసుకుందని, ఈ ప్రభుత్వం తిరిగి సొసైటీకి కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ సభ్యులు ఝాన్సీలక్ష్మీబాయి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

జైస్వాల్ గార్డెన్‌లో మంచినీటి సమస్య

అంబర్‌పేట, మార్చి 14 : గోల్నాక డివిజన్ జైస్వాల్‌గార్డెన్‌లో వారం రోజులుగా మంచినీరు లోప్రెషర్‌తో సరఫరా అవుతుందని బస్తీవాసులు వాపోతున్నారు. గతంలో కాలనీలోని ఇండ్లలో మొదటి అంతస్తు వరకు మంచినీరు సరఫరా అయ్యేదని, వారం రోజుల నుంచి ఆ పరిస్థితి లేదన్నారు. ఒక్కో ఇంట్లో మొదటి, రెండు, మూడు అంతస్తుల్లో ఉన్నవారు కిందకు వచ్చి నీళ్ల బిందెలు పట్టుకొని పైకి ఎక్కాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

అన్ని వర్గాల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయం : ఎంపీ కే లక్ష్మణ్

ఎంసీహెచ్ క్వార్టర్స్‌లో కమ్యూనిటీహాల్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎంపీ లక్ష్మణ్

కవాడిగూడ/చిక్కడపల్లి, మార్చి 14: అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ అన్నారు. గురువారం కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి నిధులతో తాళ్లబస్తీలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పవర్ ప్లాంట్‌ను, దోమలగూడలోని ఎంసీహెచ్ క్వార్టర్స్‌లో నిర్మించనున్న నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ఆయన స్థానిక కార్పొరేటర్ రచనశ్రీతో కలిసి ప్రారంభించారు. అదే విధంగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బులిటీ నిధులతో ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో ఆర్వో ప్లాంట్, భోలక్‌పూర్‌లో పవర్ బోర్‌ను ఆయన ప్రారంభించారు. మాజీ కార్పొరేటర్ టి. రవీందర్, నాయకులు జి. వెంకటేశ్, పరిమళ్‌కుమార్, రంగరాజ్‌గౌడ్, విశ్వం పాల్గొన్నారు.

ధోబీఘాట్‌లో పవర్ బోర్ ప్రారంభం..

అదేవిధంగా లోయర్ ట్యాంక్‌బండ్‌లోని కుక్కలతూమ్ ధోబీఘాట్ వద్ద రూ. 4.75 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన పవర్ బోర్‌ను ఆయన కార్పొరేటర్ రచనశ్రీతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక అభివృద్ధి సంస్థ గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ ఎం. నర్సింహ, రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ మందలపు గాంధీ తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్ డివిజన్ అశోక్‌నగర్‌లో..

గాంధీనగర్ డివిజన్ అశోక్‌నగర్ కల్చరల్, వెల్ఫేర్ అసోసియేషన్ నూతన భవనం ఆవరణలో కేంద్ర మంత్రి నిధులతో నిర్మించిన నూతన పవర్‌బోర్‌ను గురువారం ఎంపీ కే లక్ష్మణ్, స్థానిక కార్పొరేటర్ పావనితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధికి తన వంతు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. బీజేపీ నాయకుడు పూస రాజు, సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్‌కుమార్, రత్నసాయిచంద్, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రామమూర్తి, సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేట సర్కిల్ కొత్త ఏఎంఓహెచ్‌గా హేమలత

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హేమలత

అంబర్‌పేట, మార్చి 14 : జీహెచ్ఎంసీ అంబర్‌పేట సర్కిల్ ఏఎంఓహెచ్(మెడికల్ ఆఫీసర్)గా హేమలత బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న జ్యోతిబాయి బదిలీ అయి చార్మినార్ సర్కిల్‌కు వెళ్లారు. ఆమె హయాంలో నకిలీ ఫింగర్ ప్రింట్స్ వ్యవహారం బహిర్గతం కావడంతో ఆమెను చార్మినార్‌కు బదిలీ చేశారు. ఆమె స్థానంలో హేమలత ఇక్కడకు వచ్చారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

గాయకులకు సత్కారం

గాయకులను సత్కరిస్తున్న త్రినాథరావు

ముషీరాబాద్, మార్చి 14: శారద మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో సినీ సంగీత విభావరి, గాయనీ గాయకులకు సత్కారం జరిగింది. ఈ కార్యక్రమంలో గాయకుడు సీహెచ్ త్రినాథరావు ముఖ్య అతిథిగా పాల్గొని గాయనీగాయకులను సత్కరించగా అన్నదాత మణి, లలితారావు, పవన్‌కుమార్, టి.సుబ్బారాయుడు, రామకృష్ణ, అచ్యుత, భరత్, మ్యూజిక్ అకాడమీ అధ్యక్షురాలు శారద పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రధాని చర్యలు తీసుకోవాలి : ఆర్.కృష్ణయ్య



పుస్తకాలను ఆర్.కృష్ణయ్య, రిటైడ్ జస్టిస్ చంద్రకుమార్ ద్వారా అందజేస్తున్న టీవైఆర్ చైర్మన్ రాజు

చిక్కడపల్లి, మార్చి14 : టీవైఆర్ ఫౌండేషన్ చైర్మన్ టి.రాజు ఆధ్వర్యంలో గురువారం లక్ష రూపాయి విలువ చేసే పుస్తకాలు, బిర్వాను చిక్కడపల్లి నగర గ్రంథాలయ సంస్థకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హాజరై ప్రసంగించారు. గ్రంథాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయలన్నారు. పేదల సంక్షేమ కోసం మోదీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. 56 శాతం ఉన్న బీసీలకు రాజ్యాంగ బద్ధమైన హక్కులు ఇవ్వలేదని ఆరోపించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల జనార్దన్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రిటైడ్ జస్టిస్ చంద్రకుమార్, నగర కేంద్ర గ్రంథాలయం సంస్థ కార్యదర్శి పి.పద్మజ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, మాస్టార్‌జీ, ఫౌండేషన్ వైస్ చైర్మన్ టి.ప్రభావతి,ప్రధాన కార్యదర్శి టి.రాహుల్, సభ్యుడు రోహిత్, నందగోపాల్, విజయలక్ష్మి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కురుమలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

కురుమలకు ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి, పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి చెలంపల్లి రమేశ్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం కాచిగూడ అభినందన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 17వ తేదీన ఇందిరా పార్క్ వద్ద మహాధర్నాను నిర్వహిస్తున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనాథ్, నందగోపాల్ పాల్గొన్నారు. **– కాచిగూడ, మార్చి 14**

రత్నానగర్ బస్తీ అభివృద్ధికి కృషి : లావణ్య

రత్నానగర్ బస్తీ అభివృద్ధికి తనవంతు సహకారం అందజేస్తానని గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య అన్నారు. ఇటీవల బస్తీ వెల్ఫేర్ కమిటీకి ఎన్నికలు జరుగగా, నూతనంగా కమిటీ ఎన్నికైంది. నూతన కమిటీ అధ్యక్షుడు ఎం.బి. కిషోర్‌కుమార్, ఉపాధ్యక్షుడు రాము యాదవ్, ప్రధాన కార్యదర్శి పింజరి నర్సింగ్‌రావు, సంయుక్త కార్యదర్శి వీరయ్యగౌడ్, కోశాధికారి పాదం వెంకటేశ్ తదితరులు గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని కార్పొరేటర్ సన్మానించారు. బీఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. **– అంబర్‌పేట, మార్చి 14**

విద్యానగర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం తెలంగాణ కామర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన ప్రేరణ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సుకన్య, వైస్ ప్రిన్సిపాల్ అనితా అబ్రహం పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించగా కామర్స్ అసోసియేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ రామేశ్వర్‌రావు, చింతల కిశోర్‌కుమార్, ఆంజనేయులు, నాగమణి, సంతోష్, అర్చన, రాజేంద్రప్రసాద్, సంధ్యారెడ్డి పాల్గొన్నారు. **– ముషీరాబాద్, మార్చి 14**

ప్రొటోకాల్ పాటించడం లేదని బీఆర్ఎస్ నేతల నిరసన

ఫ్రెండ్స్ కాలనీలో నిరసన తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

ముషీరాబాద్, మార్చి 14: ఓపెన్ జిమ్‌ల ప్రారంభోత్సవంలో ప్రొటోకాల్ పాటించకుండా బీజేపీ నాయకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. గురువారం రాత్రి ముషీరాబాద్ ఫ్రెండ్స్ కాలనీలో ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమం వద్దకు చేరుకున్న బీఆర్ఎస్ నాయకులు కేంద్ర మంత్రి తీరుపై నిరసన తెలిపారు. సీఎస్ఆర్ ఫండ్ ద్వారా పార్కుల్లో ఏర్పాటు చేస్తున్న ఓపెన్ జిమ్‌లను బీజేపీ నాయకులు స్థానిక ఎమ్మెల్యే పేరు లేకుండా కేవలం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేరు మాత్రమే ఏర్పాటు చేస్తూ ప్రొకాల్ పాటించడం లేదని మండిపడ్డారు. ప్రారంభోత్సవంలో స్థానిక ఎమ్మెల్యేను ఆహ్వానించకపోవడం శోచనీయమని బీఆర్ఎస్ ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు కొండా శ్రీధర్, నాయకులు శివముదిరాజ్, ఎయిర్‌టెల్ రాజు, ఆకుల అరుణ్‌కుమార్‌లు అన్నారు.

మహిళా దినోత్సవం..

మెహిదీపట్నం సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో గురువారం మహిళా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ శ్రేయస్సి పురస్కారంతో డాక్టర్ అంతోనమ్మ, డాక్టర్ అనితలకు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ డాక్టర్ మహమూద్, స్టూడెంట్ డీన్ డాక్టర్ అలివేలు, ఇక్ఫాయి యూనివర్సిటీ ఎకనామిక్స్ డీన్ తమ్మా కోటిరెడ్డి , ట్రైబల్ కల్చరల్‌అండ్‌రిసెర్చ్ డెవల్మప్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సమూజ్వల, జి. ఉమేశ్, మేరీ అగస్టిన్ అతిథులుగా పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయరాణి, దేవినాథ్,డాక్టర్ స్మిత అస్థాన్, మహితా దవాలా, సంతోషి శుక్లా, మీనా పతంఘి తదితరులు పాల్గొన్నారు. **–మెహిదీపట్నం మార్చి 14**

మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేయాలి

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నాంపల్లి ఏరియా ఆస్పత్రిలో డాక్టర్ సునీతతో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్

మెహిదీపట్నం, మార్చి 14: రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి డాక్టర్లు కృషి చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం నాంపల్లి ఏరియా ఆస్పత్రిలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్‌తో కలిసి ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీతను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో సౌకర్యాలను పెంచడానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం మల్లేపల్లి ప్రభుత్వపాఠశాలలో ఎమ్మెల్యేతో కలిసి కలెక్టర్ పర్యటించారు.

మంచినీటి సమస్యలు పరిష్కరించండి..

రంజాన్ నేపథ్యంలో ప్రజలకు మంచినీటి సమస్యలు లేకుండా జలమండలి అధికారులు చర్యలు చేపట్టాలని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. గురువారం జలమండలి కార్యాలయంలో ఆపరేషన్స్ డైరెక్టర్ విజయ్‌రావుతో ఎమ్మెల్యేతోపాటు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కార్వాన్ నియోజకవర్గంలో మంచినీటి సమస్యల గురించి చర్చించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. **– మెహిదీపట్నం మార్చి 14**

ఇఫ్తార్ విందుకు ఒవైసీ

నాంపల్లి నియోజకవర్గంరెడ్‌హిల్స్ డివిజన్ శాంతినగర్‌లో ఫనూస్ రెస్టారెంట్ యజమాని అబ్బాస్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తన కుమారుడు సుల్తాన్ సలావుద్దీన్, యాఖుత్‌పురా, నాంపల్లి ఎమ్మెల్యేలు జాఫర్ హుస్సేన్ మెరాజ్, మహ్మద్ మాజీద్ హుస్సేన్, ఎమ్మెల్సీ రియాజుల్ హసన్ అఫండీలతో కలిసి పాల్గొన్నారు. **– మెహిదీపట్నం, మార్చి 14**

వరల్డ్ కిడ్నీ డే వేడుకలు

కార్వాన్ నియోజకవర్గం గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో గురువారం వరల్డ్ కిడ్నీ డే వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మహ్మద్ మజహరుల్లా డాక్టర్లు, సిబ్బందితో కలిసి కేక్ కట్ చేశారు. కిడ్నీని కాపాడుకోవడానికి తీసుకోవాల్సినజాగ్రత్తల గురించి వివరించారు. **– మెహిదీపట్నం మార్చి 14**

ప్రిన్సిపాల్‌కు శుభాకాంక్షలు

ఉస్మానియా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ నరేంద్రకుమార్‌ను తెలంగాణ మెడికల్ జాక్ నాయకులు డాక్టర్ పల్లం ప్రవీణ్‌కుమార్, డాక్టర్ బరిగెల రమేశ్, డాక్టర్ రంగా అజ్మీరా ఇతర వైద్యులు గురువారం శుభాకాంక్షలు తెలిపారు. **– సుల్తాన్‌బజార్, మార్చి 14**

20, 21 తేదీలలో కీర్తి పురస్కారాలు ప్రదానం

తెలుగు యూనివర్సిటీ, మార్చి 14. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2022సంవత్సరానికి గాను కీర్తి పురస్కారాలను గురువారం ప్రకటించింది. వివిధ రంగాలలో విశేష కృషి చేసిన ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన 46మంది ప్రముఖులను నిపుణుల సంఘం ఎంపిక చేసినట్లు తెలుగు వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేశ్ వెల్లడించారు. పురస్కారం కింద ఒక్కొక్కరికి రూ5,116ల నగదుతో మార్చి 20, 21 తేదీలలో వర్సిటీ ఆడిటోరియంలో జరగనున్న ప్రత్యేక కార్యక్రమంలో అందజేస్తామని పేర్కొన్నారు.

గోల్కొండ ఇన్‌స్పెక్టర్‌గా సైదులు

మెహిదీపట్నం మార్చి 14 : గోల్కొండ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా పి.సైదులు బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బదిలీల్లో ఇక్కడ పనిచేస్తున్న వెంకటేశ్వర్లుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా గురువారం ఆయన పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతూ చారిత్రాత్మక గోల్కొండ కోట పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందని అన్నారు.

విద్యార్థులు చదువుల్లో రాణించాలి

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్న వకుళాభరణం కృష్ణమోహన్‌రావు తదితరులు

రవీంద్రభారతి,మార్చి14 : పేద విద్యార్థులు మంచిగా చదువుకొని రాణించినప్పుడే తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు వస్తుందని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. శ్రీసాయి చంద్ర ఎడ్యుకేషన్‌ల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులు, దివ్యాంగులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ కార్యక్రమం గురువారం రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వకుళాభరణం, నిర్వాహకుడు మాదారి తిరుపతి విచ్చేసి అర్హులైన 13 మంది విద్యార్థులు, దివ్యాంగులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వరల్ గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత డాక్టర ఓఎన్ రావ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఓ.నాగేశ్వర్‌రావును సన్మానించారు. ఆదర్శ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కుసుమ భోగరాజు, టీఎస్ కుమారస్వామి, డా. సునీల్, దుర్గారఘురామ్, వి. సుబ్రహ్మణ్యం, నిర్వాహకుడు దాసరి తిరుపతి పాల్గొన్నారు.

మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలి

రాబోయే వేసవి కాలంలో గోషామహల్ నియోజకవర్గంలో మంచినీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్ వాటర్ వర్క్స్ అధికారులను కోరారు. ఈ మేరకు నాల్గవ డివిజన్ జనరల్ మేనేజర్ జాన్ షరీఫ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అహ్మద్, నరేశ్‌గౌడ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు. **– అబిడ్స్, మార్చి 14**

మేరు కార్పొరేషన్ ఏర్పాటు.. చరిత్రాత్మకం

సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌ల ఫ్లెక్సీకి పంచామృతాభిషేకం చేసిన రాష్ట్ర మేరు సంఘం అడ్‌హక్ కమిటీ చైర్మన్ భాస్కర్‌రావు, కె. వెంకటేశ్

అబిడ్స్, మార్చి 14 : రాష్ట్రంలోని మేరు కులస్తులకు మేరు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్ర మేరు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ల చిత్రపటాలకు పంచామృతాభిషేకం చేశారు. దారుషిఫా మేరు సంఘం భవనం వద్ద రాష్ట్ర మేరు సంఘం అడ్‌హక్ కమిటీ చైర్మన్ కొవ్వూరు భాస్కర్‌రావు, కన్వీనర్ అడపా వెంకటేశ్వర రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మేరు సంఘం రాష్ట్ర నాయకుడు కె వెంకటేష్ పాల్గొని అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌బీ సంగేవార్, దీకొండ శ్రీనివాస్, మాడిశెట్టి లక్ష్మీనారాయణ, ఓదెల శేఖర్, కె సురేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మాధవీలతకు సత్కారం..

హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి మాధవీలతను జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్ నాంపల్లిలోని రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో కలిసి సన్మానించారు. శైలేందర్ యాదవ్, నవీన్ భండారి పాల్గొన్నారు. **–అబిడ్స్, మార్చి 14**

నాల్గవ తరగతి ఉద్యోగులకు తగిన న్యాయం చేయాలి

వేతన సవరణలో నాల్గవ తరగతి ఉద్యోగులకు తగిన న్యాయం చేయాలని తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర వేతన సవరణ సంఘం చైర్మన్ ఎన్. శివశంకర్‌ను వారు సంఘం ప్రతినిధులతో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. సంఘం నాయకులు దర్శా నాయక్, ఖాదర్ బిన్ హసన్, కే ధన్‌రాజ్, బి రాజేందర్, భరత్ తదితరులు పాల్గొన్నారు. **– సుల్తాన్‌బజార్, మార్చి 14**

డాక్టర్ మనీషాసహాయ్‌కు సన్మానం

నిరుపేదలకు సేవలందిస్తున్న వారిని టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ గుర్తించి సన్మానించడం అభినందనీయమని ఉస్మానియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ బి. నాగేందర్ అన్నారు. గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో ఉస్మానియా దవాఖాన నెఫ్రాలజీ విభాగం హెచ్‌వోడీ ప్రొఫెసర్ డాక్టర్ మనీషాసహాయ్ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా శాఖ ఉపాధ్యక్షుడు ఉమర్‌ఖాన్‌తో కలిసి డాక్టర్ మనీషా సహాయ్‌కు మెమొంటో, ప్రశంసాపత్రంతో సత్కరించారు. ఉస్మానియా దవాఖాన అడిషనల్ సూపరింటెండెంట్ డాక్టర్ త్రివేణి, ఎండోక్రైనాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ రాకేశ్‌సహాయ్, టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ ప్రచార కార్యదర్శి వైదిక్ శస్త్ర తదితరులు పాల్గొన్నారు. **– సుల్తాన్‌బజార్, మార్చి 14**

IN THE HONOURABLE V JUNIOR CIVIL JUDGE COURT AT CITY CIVIL COURT AT HYDERABAD
OS No. 4805 OF 2023

Between:

1. Charmarthi Shalini, D/o. Late Sri IVN Prasad Rao, Aged 42 years, Occ: House wife, H.No. 17-1-391/S/467, Singareni Colony, Saidabad, Hyderabad.
2. Illendula Vamsi Krishna Hemanth, S/o. Late Sri IVN Prasad Rao, Aged 39 years, Occ: Software Engineer, H.No. 17-1-391/S/467, Singareni Colony, Saidabad, Hyderabad.

...Plaintiffs

Vs.

1. Mandal Revenue Officer, Hyderabad Mandal, Hyderabad.
2. All Concerned ...Defendants

It is stated that my clients Mrs. Charmarthi Shalini & Mr. Illendula Vamsi Krishna Hemanth, have filed a Civil Suit seeking declaration that they are the legal heir of late late Sri IVN Prasad Rao and Late Smt. I.Annapurna, vide OS No. 4805 of 2023 on the file of Honourable V Junior Civil Judge at City Civil Court, Hyderabad and the Honorable Court has directed to make a publication of the same in the News Paper. Therefore, it is informed to the general public that if anybody has any claim or objections for the above declaration of legal heir, they may appear in the above Suit which is listed on 26-03-2024. Hence, this public notice.

P.RAMA SHARANA SHARMA
Counsel For The Plaintiff, Advocate
Flat No. 201, Kavya Delux Apartment, Opp: Metro Pillar No. 1484 Madhuranagar, Hyderabad, **Cell: 9247433137.**
Dt.: 14-03-2024, Hyderabad.